# యేడు కొండల పైకి యెక్కాలీ

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

యేడూ కొండల పైకి యెక్కాలీ
యెంకన్నా పాదాలూ మొక్కాలీ
గోవిందా నామాలు పలకాలీ
ఆ పిలుపులో నా సామి కులకాలీ
గోవిందా గోవిందా వెంకటరమణ గోవిందా
యేడుకొండల వెంకటరమణా గోవిందా గోవిందా

యీ దూర వాసులూ నీ చరణ దాసులూ
యిడలెరు నీ వడ్డి కాసులూ
నిను తలచిన చాలూ పొంగే హృదయాలూ
నీ పూజకు విరిసే కుసుమాలూ
నిను చేరలేమూ నిను చూడలేమూ

మా మనసే కోవెలా చేసేమూ

ఆ కొండా దిగి నీవు రావాలీ

గుండెల్లో కాపురమూ చేయాలీ

గోవిందా నామాలూ పలకాలీ

మా పిలుపులో ఆ సామి కులకాలీ (గోవిందా గోవిందా)

పెదవుల రాజిల్లూ నీ చల్లని నవ్వు

నీ చూపే దయ చూపే ఇల్లూ

ఆ ఆ ఆ

శ్రీదేవీ వలపుతో అలమేలూ అలుకతో

బంధించే సరసాల వేళ

దర్శించి తరియించా రావాలీ

మా హృదయా కుసుమాలు తేవాలీ

గోవిందా నామాలు పలకాలీ

మా పిలుపులో ఆ సామి కులకాలీ

యేడూ కొండల పైకి యెక్కాలీ

యెంకన్నా పాదాలూ మొక్కాలీ

గోవిందా నామాలు పలకాలీ

ఆ పిలుపులో నా సామి కులకాలీ

గోవిందా గోవిందా వెంకటరమణ గోవిందా

యేడుకొండల వెంకటరమణా గోవిందా గోవిందా